సాక్షి ప్రకాశం

గురువారం । 3 । ఆగస్టు । 2023



వైఎస్సార్ సీపీ కార్యకర్తలపై దాడి

పొన్నలూరు మండలం నాగిరెడ్డిపాలెంలో వైఎస్సార్ సీపీ కార్యకర్తలపై టీడీపీ కార్యకర్తలు దాడి చేసి గాయపరిచారు.

- 8లో..



విజన్ ఉన్న నాయకుడు జగన్

విజన్ ఉన్న నాయకుడు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అని దర్శి ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్ అన్నారు.

- 8లో..

గరిష్టం/కనిష్టం
35/28

వాతావరణం

ఆకాశం మేఘావృతమై ఉంటుంది. ఉక్కపోతగా ఉంటుంది. వాతావరణంలో తేమ శాతం అధికం.

రాష్ట్ర ప్రభుత్వం నాడు–నేడుతో పాఠశాలల రూపురేఖలు మార్చి విద్యా వ్యవస్థలో ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చింది. తాజాగా పాఠశాలల్లో డిజిటల్ విద్యాబోధనతో పాటు మరిన్ని మౌలిక వసతులు కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వ భాగస్వామ్యంతో పీఎం శ్రీ పథకం కింద జిల్లాలోని 41 పాఠశాలలను ఎంపిక చేసింది. ఎంపికైన ఒక్కో పాఠశాలకు రూ.35 నుంచి రూ.40 లక్షల వరకు నిధులు మంజూరు చేయనున్నారు.

బడి రూపు మారేలా..



పీఎంశ్రీ పథకానికి ఎంపికైన మార్కాపురం జెడ్పీ బాయ్స్ హైస్కూల్

మార్కాపురం:

పాఠశాలలకు పీఎంశ్రీ (ప్రధానమంత్రి స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా) వరంగా మారనుంది. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు ఈ నిధులు ఖర్చు చేయనున్నారు. డిజిటల్ పద్ధతిలో బోధనకు ప్రయోగశాలలు, ఉపాధ్యాయులకు ప్రత్యేక శిక్షణ, సంప్రదాయ విధానాలపై అవగాహన కల్పించనున్నారు. ఈ పథకం కింద ఎంపికైన ఒక్కొక్క పాఠశాలకు రూ.35 – రూ.40 లక్షల వరకూ నిధులు విడుదల కానున్నాయి. ఇందులో 60 శాతం కేంద్రం నుంచి, 40 శాతం రాష్ట్రం నుంచి నిధులు వస్తాయి. జిల్లాలో 41 పాఠశాలలను పీఎం శ్రీ పథకం కింద ఎంపిక చేశారు. త్వరలో ఈ పాఠశాలలకు నిధులు విడుదల కానున్నాయి.

- పాఠశాలలకు వరం.. పీఎంశ్రీ
- జిల్లాలో 41 పాఠశాలల ఎంపిక
- పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత
- డిజిటల్ క్లాస్ రూంలు, ఇతర బోధనా పరికరాల ఏర్పాటు

ఇవీ ఉపయోగాలు..

పీఎంశ్రీ పథకం కింద ఎంపికైన పాఠశాలలకు రూ.35 నుంచి రూ.40 లక్షల వరకూ నిధులు రానున్నాయి.

- విద్యార్థుల్లో అభ్యసన నైపుణ్యం సాధించడంపై దృష్టి
- పర్యావరణ పరిరక్షణలో విద్యార్థులను భాగస్వాములను చేయడం
- ప్లాస్టిక్ రహితంగా పాఠశాలలను తీర్చిదిద్దడం
- పాఠశాలల్లోనే సేంద్రియ విధానంలో కూరగాయలు పండించడం
- దివ్యాంగ విద్యార్థులకు అవసరమైన బోధనా పరికరాలు ఏర్పాటు చేయడం
- అందుబాటులో డిజిటల్ క్లాస్ రూములు

41 పాఠశాలల ఎంపిక:

పీఎంశ్రీ పథకం కింద జిల్లాలో 41 పాఠశాలలు ఎంపికయ్యాయి. త్వరలో ఈ పాఠశాలలకు నిధులు విడుదలవుతాయి. ఈ నిధులతో పాఠశాలల్లో మౌలిక వసతులు పూర్తి స్థాయిలో సమకూరుతాయి. విద్యాబోధనతో పాటు నదుపాయాల్లో నాణ్యతా ప్రమాణాల పెంపునకు ప్రాధాన్యత ఇస్తారు.

– సుబ్బారావు, ఆర్‌జేడీ, ఇన్‌చార్జి డీఈవో

పాఠశాలలకు వరం



పీఎంశ్రీ పథకం పాఠశాలలకు వరం కానుంది. ప్రాథమిక విద్యా రంగం నుంచి సమూలమైన మార్పులు తీసుకొస్తున్నారు. పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు రానున్నాయి. ఎంపికై న పాఠశాలలకు ప్రభుత్వం నిధులు విడుదల చేస్తుంది. పాఠశాలల్లో డిజిటల్ పద్ధతుల్లో బోధనకు ల్యాబ్‌లు సిద్ధమవుతున్నాయి.

– చంద్రశేఖర్‌రెడ్డి,

ఎంపికైన పాఠశాలలు

1.ఏపీ మోడల్ స్కూల్ – దర్శి
2.ఏపీ మోడల్ స్కూల్–ముండ్లమూరు.
3.ఏపీ మోడల్ స్కూల్– రాచర్ల
4.ఏపీఆర్‌ఈఎస్–గణపవరం.
5.ఏపీఎస్‌డబ్ల్యూ ఆర్‌ఎస్–చీమకుర్తి
6.ఏపీఎస్‌డబ్ల్యూఆర్‌ఎస్(బాయ్స్)–చీమకుర్తి
7.ఏపీఎస్‌బ్ల్యూఆర్‌ఎస్–కంభం
8.ఏపీఎస్‌డబ్ల్యూఆర్‌ఎస్–సింగరాయకొండ.
9.ఏపీఎస్‌డబ్ల్యూఆర్‌ఎస్– వెలిగొండ
10.అంబేద్కర్ గురుకులం–కొండపి.
11.డీఆర్‌ఆర్‌ఎంఎం హెచ్‌ఎస్–సంతపేట
12. గవర్నమెంటు హైస్కూల్–అర్ధవీడు
13.గవర్నమెంట్ హైస్కూల్–దోర్నాల
14.గవర్నమెంట్ హైస్కూల్–వైపాలెం.
15.గవర్నమెంట్ హైస్కూల్–ఇడమకల్లు
16.జెడ్పీహెచ్‌ఎస్ 10వ వార్డు– మార్కాపురం.
17.జెడ్పీ హైస్కూల్–బేస్తవారిపేట
18.జెడ్పీ హైస్కూల్–సీఎస్‌పురం
19.జెడ్పీ హైస్కూల్–దేవరపాలెం
20.జెడ్పీ హైస్కూల్–దిరిశవంచ
21.జెడ్పీ హైస్కూల్–దొనకొండ రైల్వేస్టేషన్
22.జెడ్పీ హైస్కూల్–ఈస్ట్ గంగవరం.
23.జెడ్పీ హైస్కూల్–గిద్దలూరు పీటీ
24.జెడ్పీ హైస్కూల్ (గరల్స్)– కనిగిరి.
25.జెడ్పీ హైస్కూల్–నిడమనూరు
26.జెడ్పీ హైస్కూల్–ఇప్పగుంట
27.జెడ్పీ హైస్కూల్–కాకర్ల
28.జెడ్పీ హైస్కూల్–కలుజువ్వలపాడు,
29.జెడ్పీ హైస్కూల్–కామేపల్లి
30.జెడ్పీ హైస్కూల్–కారుమూడివారిపాలెం
31.జెడ్పీ హైస్కూల్–కొత్తపట్నం
32.జెడ్పీ హైస్కూల్–మహమ్మదాపురం
33.జెడ్పీ హైస్కూల్–మర్లపాడు
34.జెడ్పీ హైస్కూల్–ముండ్లపాడు
35.జెడ్పీ హైస్కూల్–ఓబులక్కపల్లి
36.జెడ్పీ హైస్కూల్–పెద్దచెర్లోపల్లి
37.జెడ్పీ హైస్కూల్–పాతకమూరు
38.జెడ్పీ హైస్కూల్–పుల్లలచెరువు
39.జెడ్పీ హైస్కూల్–రాయవరం
40.జెడ్పీ హైస్కూల్–ఉప్పలపాడు
41.జెడ్పీ హైస్కూల్–వెలిగండ్ల

ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారుల కేటాయింపు

ఒంగోలు అర్బన్: నియోజకవర్గాల వారీగా ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులను నియమిస్తూ ప్రభుత్వం గజిట్ విడుదల చేసింది. జిల్లాలో నియోజకవర్గాలకు నియమించిన అధికారులు యర్రగొండపాలెం నియోజకవర్గానికి పూలసుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు మార్కాపురం యూనిట్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, దర్శికి ఫారెస్ట్ సెటిల్‌మెంట్ అధికారి (ఒంగోలు), సంతనూతలపాడుకు కేఆర్‌సీసీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (ఒంగోలు), ఒంగోలుకు ఒంగోలు రెవెన్యూ డివిజనల్ అధికారి, కొండపికి సివిల్ సప్లయిస్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, మార్కాపురానికి మార్కాపురం ఆర్డీవో, గిద్దలూరుకు పూలసుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు కంభం యూనిట్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, కనిగిరి నియోజకవర్గానికి కనిగిరి ఆర్డీవో, పర్చూరుకు మెప్మా పీడీ (బాపట్ల), అద్దంకికి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (కేఓజీఆర్‌పీ ఒంగోలు), చీరాలకు ఆర్డీవో (చీరాల), కందుకూరుకు ఆర్డీవో (కందుకూరు)లను నియమిస్తూ గజిట్ విడుదలైంది.

ఎమ్మెల్యేను అడ్డుకునే హక్కు మీకెవరిచ్చారు



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డి, మేయర్ గంగాడ సుజాత, కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు

- మీకు ఇష్టం లేకపోతే మీ ఇంటి తలుపులు మూసుకోండి
- ప్రజల సమస్యలను తెలుసుకునే హక్కు ప్రభుత్వానికి ఉంది
- ఎమ్మెల్యేను అడ్డుకున్న టీడీపీకి సరైన గుణపాఠం చెప్పాలి
- వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డి

ఒంగోలు: ఒక ప్రాంతానికి ఎమ్మెల్యే రావడానికి వీల్లేదంటూ అడ్డుకునే హక్కును ఎవరిచ్చారు, ఇది కేవలం ఉన్మాద చర్య... దీని వెనుక ఏదైనా కుట్రకోణం దాగి ఉందా అనే కోణంలోను దర్యాప్తు జరిపి కారకులైనవారిపై చర్యలు తీసుకోవాలని వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డి డిమాండ్ చేశారు. స్థానిక వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యాలయంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పేర్నమిట్టలోని 41వ డివిజన్‌లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొనేందుకు వెళ్లిన సంతనూతలపాడు ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబును తెలుగుదేశం పార్టీ వర్గీయులు అడ్డుకుని బైకులను రోడ్డుకు అడ్డంగా పెట్టడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలు ప్రజలకు అందుతున్నాయా లేదా అనేది తెలుసుకునే హక్కు శాసనసభ్యునికి ఉంటుందని, అందులో భాగంగా 41వ డివిజన్‌కు వస్తుంటే రావడానికి వీల్లేదంటూ రోడ్డుపై బైకులను ఉంచడం ఏపాటి చర్య అన్నారు. గడప గడపకు వెళ్లి వారికి సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అనేది తెలుసుకోవడంతోపాటు ఇంకా ఏవైనా పథకాలు అందుకోవడంలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అనేది తెలుసుకోవడం ప్రజాస్వామ్యంలో ఒక శుభపరిణామం అన్నారు. 2014 నుంచి 2019 వరకు తాము ప్రతిపక్షంలో ఉన్నా ఏనాడూ ఎవరినీ అడ్డుకున్నది లేదని, కానీ నేడు తెలుగుదేశం పార్టీ వైఖరి దారుణంగా ఉందన్నారు. సమస్యలు ఏమైనా ఉంటే శాసనసభ్యుని అడగాల్సింది పోయి ఆయనను రహదారిపైనే ప్రయాణించకుండా అడ్డుకోవడం అంటే ఇది ముమ్మాటికీ విపరీతమైన చర్య అని, ఇటువంటి చర్యలకు ప్రజలు సరైన రీతిలో గుణపాఠం చెప్పేందుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. నగర మేయర్ గంగాడ సుజాత మాట్లాడుతూ ఓ సామాజిక వర్గానికి చెందిన ఇద్దరు వ్యక్తులు సాక్షాత్తు ఎస్సీ ఎమ్మెల్యే అని తెలిసి కూడా ఆయన విధులను అడ్డుకోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ప్రజల సమస్యలను తెలుసుకునే హక్కు ఆయనకు ఉందని, మీఇంటికి ఎమ్మెల్యే రావడం ఇష్టంలేకపోతే మీ ఇంటి తలుపులు మూసుకోవాలన్నారు. అంతే తప్ప ఆ రోడ్డులోకే రావడానికి వీల్లేదంటూ అడ్డుకునే హక్కు ఎవరిచ్చారన్నారు. ఇది ముమ్మాటికి ఎస్సీ శాసనసభ్యుని పట్ల కనబరిచిన వివక్షే అని, దీనిపై పోలీసుశాఖ కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. కొండపి వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి ఇటీవల భయం పట్టుకుందని, దాంతో ఎస్సీ నియోజకవర్గాలపైనే దృష్టిసారించి వైఎస్సార్‌సీపీ నేతలపై దాడులకు తెగబడుతోందన్నారు. యర్రగొండపాలెంలో మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్‌పైన , మొన్నటికి మొన్న కొండపిలో తనపైన మానసికంగానే కాకుండా దుష్టచతుష్టయాన్ని కూడా తనపైకి వదిలారని, నేడు సంతనూతలపాడు శాసనసభ్యునిపైన జరిగిన దాడులే ఇందుకు ఉదాహరణ అన్నారు. లోకేష్ మాట్లాడుతున్న తీరే ఆ పార్టీ శ్రేణులను రెచ్చగొడుతోందన్నారు. ఎక్కువ కేసులు ఎవరిపై అయితే నమోదవుతాయో వారికే నామినేటెడ్ పదవులు అంటూ లోకేష్ ప్రకటించడాన్ని బట్టి సమాజానికి ఎటువంటి సందేశం ఇస్తున్నారని ప్రశ్నించారు. అధికారంలోకి రాగానే ఒక్కొక్కరి అంతు చూస్తామని బెదిరిస్తున్న లోకేష్‌కు అదే పని మేము చేయదలుచుకుంటే మీ పరిస్థితి ఏంటి అంటూ ప్రశ్నించారు. ఎమ్మెల్యేను అడ్డుకున్న వారి వెనుక ఎవరెవరి పాత్రలు ఉన్నాయో పరిశీలించి పోలీసుశాఖ చర్యలు చేపట్టాలని కోరుతున్నామన్నారు.

నిద్రిస్తుండగానే అగ్నికి ఆహుతి

- జెట్‌కాయిల్ మంచానికి అంటుకుని వృద్ధురాలి సజీవ దహనం



గుంజి వెంకాయమ్మ (ఫైల్‌ఫొటో)

ఒంగోలు సిటీ: జెట్‌కాయిల్ మంచానికి అంటుకుని నిద్రిస్తున్న ఓ వృద్ధురాలు సజీవంగా అగ్నికి ఆహుతైన విషాద ఘటన ఒంగోలు నగర శివారులో మంగళవారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. ఒంగోలు తాలూకా పోలీస్ స్టేషన్ పరిధి పేర్నమిట్టలో గుంజి వెంకాయమ్మ (80) కుటుంబం నివాసముంటోంది. ఆమెకు ఇద్దరు కొడుకులు, ఒక కుమార్తె ఉన్నారు. ఈమె ఐదేళ్లుగా పక్షవాతంతో బాధపడుతోంది. దీంతో కింద పోర్షన్‌లో ఆమె ఉంటుండగా, పై పోర్షన్‌లో చిన్నకొడుకు రాజు కుటుంబం నివాసముంటోంది. ఇతనికి సంతనూతలపాడులో పెట్రోల్ బంక్ ఉంది. ఎప్పటిలాగే వెంకాయమ్మకు మంగళవారం రాత్రి భోజనం పెట్టి, దోమలు రాకుండా జెట్‌కాయిన్‌ను ముట్టించి డబుల్ కాట్ మంచం పక్కన పెట్టారు. ప్రమాదవశాత్తు మంచంపై బెడ్‌కు నిప్పు అంటుకొని మంటలు రేగి వెంకాయమ్మ సజీవ దహనం అయింది. అర్ధరాత్రి ఒంటి గంట దాటిన తర్వాత కింద నుంచి కాలుతున్న వాసన రావడంతో పైన ఉన్న ఆమె చిన్న కుమారుడు రాజు కిందకు వచ్చాడు. వెంకాయమ్మ పడుకున్న గదిలోంచి మంటలు రావడం గమనించాడు. చుట్టుపక్కల వారి సాయంతో మంటలు ఆర్పేశాడు. దట్టమైన పొగలు కమ్ముకోవడంతో వెంటనే లోపలకు వెళ్లడం సాధ్యపడలేదు. అతి కష్టం మీద లోపలకు వెళ్లి చూడగా అప్పటికే వృద్ధురాలు సజీవ దహనం అయింది. వెంటనే ఆయన ఈ విషయాన్ని పోలీసుల దృష్టికి తీసుకెళ్లాడు. తాలూకా ఎస్‌ఐ అంకమ్మ సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రిమ్స్ ఆస్పత్రికి తరలించారు. కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఆయన తెలిపారు.



ఘటనా స్థలంలో దగ్ధమైన మంచం

ఓటుకు ఆధార్ అనుసంధానం నూరు శాతం చేయాలి

- జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు



రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహిస్తున్న జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు

ఒంగోలు అర్బన్: జిల్లాలో ఓటుకు ఆధార్ అనుసంధానం నూరు శాతం జరగాలని అందుకు ప్రజలు సహకరించేలా రాజకీయ పార్టీలు కృషి చేయాలని జాయింట్ కలెక్టర్ కే శ్రీనివాసులు అన్నారు. బుధవారం ప్రకాశం భవనంలో స్పెషల్ సమ్మరీ రివిజన్‌పై గుర్తింపు ఉన్న రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. దీనిలో జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ 2024 జనవరి 1వ తేదీ నాటికి 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించాలన్నారు. ఇంటింటి సర్వే ద్వారా ఓటరు జాబితాలోని మార్పులు, చేర్పులు, డిలిషన్ ప్రక్రియలు నిర్వహిస్తున్నామన్నారు. దీనిపై సలహాలు, సూచనలు ఉంటే ఇవ్వచ్చని జాయింట్ కలెక్టర్ తెలిపారు. ఇప్పటి వరకు ఇంటింటి సర్వే 42 శాతం పూర్తయినట్లు తెలిపారు. సమావేశంలో డీఆర్‌ఓ శ్రీలత, ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ రాజ్యలక్ష్మి, రాజకీయ పార్టీల ప్రతినిధులు వైఎస్‌ఆర్ సీపీ నుంచి దామరాజు క్రాంతికుమార్, ఇతర పార్టీల ప్రతినిధులు అశోక్, రాజశేఖర్, సత్యం, తహశీల్దార్ మురళి, ఎలక్షన్ డీటీ శ్రీనివాసరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

నేడు మంత్రి సురేష్ పర్యటన

యర్రగొండపాలెం: రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ గురువారం యర్రగొండపాలెంలో పర్యటిస్తారని వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు కొప్పర్తి చిన్న ఓబులరెడ్డి తెలిపారు. ఉదయం 7గంటలకు విజయవాడలోని తన క్యాంపు కార్యాలయం నుంచి బయలుదేరి 11 గంటలకు మార్కాపురం చేరుకుంటారని, అక్కడ జరిగే మంత్రి వ్యక్తిగత పీఏ శ్యాంప్రకాష్ మాతృమూర్తి సంస్కరణ సభలో పాల్గొంటారని ఆయన తెలిపారు. మధ్యాహ్నం 2 గంటలకు యర్రగొండపాలెంలోని తన క్యాంపు కార్యాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమంపై ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొంటారని, మధ్యాహ్నం 3 గంటలకు స్థానిక ప్రసన్నాంజనేయ స్వామి కల్యాణ మండపంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైఎస్సార్ సంపూర్ణ పోషణ కార్యక్రమంలో పాల్గొంటారని, అనంతరం మండలంలోని వెంకటాద్రిపాలెం గ్రామంలో జరిగే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మంత్రి పాల్గొంటారని తెలిపారు.

పురుగు మందు తాగి మహిళ ఆత్మహత్య

కనిగిరి రూరల్: పురుగు మందు తాగి వివాహిత ఆత్మహత్య చేసుకుంది. ఈ సంఘటన మండలంలోని నందనమారెళ్లలో బుధవారం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం మండలంలోని నందనమారెళ్లలో నివసించే పి.బాలాజీ, వెంకటరమణ(23) దంపతుల మధ్య కొంతకాలంగా కుటుంబ గొడవలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో బుధవారం కూడా భార్య భర్తలిద్దరూ వాదులాడుకున్నారు. దీంతో వెంకటరమణ అమ్మగారి ఊరు బడుగులేరుకు వెళ్లి పొలాల్లో పురుగు మందు తాగింది. గమనించిన స్థానికులు వెంకటరమణను కనిగిరి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. మృతురాలికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఈ మేరకు ఎస్సై దాసరి ప్రసాద్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వైఎస్సార్ సీపీ కార్యకర్తలపై
పచ్చ మూక దాడి

- నాగిరెడ్డిపాలెంలో ఎస్టీ కాలనీలో ఉద్రిక్త పరిస్థితులు
- ఉద్దేశపూర్వకంగా గొడవపడి కర్రలతో దాడి చేసిన వైనం
- ఒకరికి తీవ్ర, మరొకరికి స్వల్ప గాయాలు
- క్షతగాత్రులను పరామర్శించిన వరికూటి అశోక్‌బాబు
- యానాదులకు అండగా ఉంటామని భరోసా



నాగిరెడ్డిపాలెంలో ఎస్టీ కాలనీ ప్రజలతో మాట్లాడుతున్న అశోక్‌బాబు

పొన్నలూరు: మండలంలోని నాగిరెడ్డిపాలెం గ్రామం ఎస్టీ కాలనీలో మంగళవారం రాత్రి వైఎస్సార్ సీపీ కార్యకర్తలపై అదే కాలనీకి చెందిన టీడీపీ కార్యకర్తలు ఉద్దేశపూర్వకంగా గొడవకు దిగి కర్రలతో దాడి చేశారు. దీంతో ఒకరికి తీవ్ర గాయాలు కాగా మరోవ్యక్తికి స్వల్ప గాయాలయ్యాయి. వివరాలు.. నాగిరెడ్డిపాలెం ఎస్టీ కాలనీకి చెందిన 26 కుటుంబాలు వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో స్థలాలు మంజూరు కావడంతోపాటు సంక్షేమ పథకాలు అందాయనే సంతోషంతో నాలుగు నెలల క్రితం వరికూటి అశోక్‌బాబు సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరారు. దీంతో అదే కాలనీకి చెందిన టీడీపీ కార్యకర్తలు ఇది జీర్ణించుకోలేక వైఎస్సార్ సీపీలో చేరిన వారిపై తరచూ గొడవలకు దిగుతూనే ఉన్నారు. ఈ క్రమంలోనే మంగళవారం రాత్రి కాలనీకి చెందిన కొమరగిరి సునీల్ తన ఏడాది పాపకు ఆరోగ్యం బాగలేకపోవడంతో వైద్యం చేయించడానికి బైక్‌పై పొన్నలూరు వెళ్తున్నాడు. అయితే అదే కాలనీకి చెందిన దొంతు రమేష్ ఉద్దేశపూర్వకంగా సునీల్‌తో గొడవకు దిగాడు. సునీల్ అదేమీ పట్టించుకోకుండా అక్కడ నుంచి వెళ్లిపోయాడు. తన పాపకు వైద్యం చేయించుకుని ఇంటికి వచ్చిన సునీల్‌ను దొంతు రమేష్, గోలి నాగరాజు, ఈసం మహేష్ మళ్లీ కదిలించుకుని గొడవకు దిగి బైక్‌పై ఉన్న సునీల్‌ను దుర్భాషలాడుతూ కాలితో తన్నడంతో పసిబిడ్డతో సహా సునీల్ కిందపడి పోయాడు. దీనిని గమనించిన ఈసం వెంకటేశ్వర్లు గొడవ వద్దని సర్దిచెప్పే ప్రయత్నం చేస్తుండగా.. వీరందరు వైఎస్సార్ సీపీలో చేరడానికి కారణం వీడేరా అంటూ బూతులు తిడుతూ ఈసం వెంకటేశ్వర్లు తలపై కర్రలతో మోదడంతో రక్తపు మడుగులో పడిపోయాడు. కాలనీలో ఉద్రిక్త పరిస్థితులు తలెత్తడంతో ఎస్సై దాసరి రాజారావు సంఘటనా స్థలానికి చేరుకుని తీవ్రంగా గాయపడిన వెంకటేశ్వర్లును ఆస్పత్రికి తరలించి బందోబస్తు ఏర్పాటు చేశారు.

ఘర్షణకు కారణం ఇదే..

నాగిరెడ్డిపాలెం ఎస్టీ కాలనీకి చెందిన టీడీపీ ఎస్టీ సెల్ నాయకురాలు రాపూరి కోటేశ్వరమ్మ కొన్నేళ్లుగా యానాది జాలర్ల సహకార సంఘం అధ్యక్షురాలిగా కొనసాగుతోంది. తన భర్త రామాంజనేయులుతో పాటు మరి కొందరు బంధువులతో కలిసి యానాది జాలర్ల సహకార సంఘానికి ప్రభుత్వం నుంచి వచ్చే ప్రతి పథకాన్ని పొందుతూ, పలు చెరువుల్లో చేపలను సైతం పట్టుకుని లాభం పొందుతోంది. కోటేశ్వరమ్మ బృందం ఆగడాలు, అవినీతిపై కొందరు జాలర్లు మత్స్యశాఖ అధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో మత్స్యశాఖ సహాయ సంచాలకురాలు ఉషాకిరణ్ ఆ కమిటీని రద్దు చేశారు. మళ్లీ కమిటీ ఏర్పడే వరకు జాలర్ల సంఘం అధికారుల పర్యవేక్షణలో ఉండాలని ఆదేశించారు. ఈ క్రమంలోనే జాలర్ల సంఘటంలోని 26 ఎస్టీ కుటుంబాల వారు వైఎస్సార్‌సీపీలో చేరారు. ఈ పరిణామాలతో కక్ష పెంచుకున్న కోటేశ్వరమ్మ, రామాంజనేయులు, వారి బంధువులు తరుచూ గొడవలకు దిగుతున్నారు. కోటేశ్వరమ్మ రెచ్చగొట్టడంతోనే తమపై దాడి చేశారని పోలీసుల ఎదుట క్షతగాత్రులు వాపోయారు. కాగా దాడికి పాల్పడిన ముగ్గురిపై కేసులు నమోదు చేసినట్లు ఎస్సై రాజారావు తెలిపారు.

క్షతగాత్రులను పరామర్శించిన అశోక్‌బాబు

టీడీపీ కార్యకర్తల దాడిలో తీవ్రంగా గాయపడి కందుకూరు ఏరియా వైద్యశాలలో చికిత్స పొందుతున్న ఈసం వెంకటేశ్వర్లు, కొమరగిరి సునీల్‌ను వైఎస్సార్ సీపీ కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు, జెడ్పీటీసీ బెజవాడ వెంకటేశ్వర్లు బుధవారం పరామర్శించారు. అధైర్యపడవద్దని, పార్టీ అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. అనంతరం నాగిరెడ్డిపాలెం ఎస్టీ కాలనీకి చేరుకుని స్థానికులతో మాట్లాడారు. ఎక్కువ కేసులు పెట్టించుకోవాలని ఇటీవల నారా లోకేష్ చెప్పిన విధంగా టీడీపీ కార్యకర్తలు ప్రవర్తించడం మంచిపద్ధతి కాదన్నారు.



చికిత్స పొందుతున్న వెంకటేశ్వర్లును పరామర్శిస్తున్న అశోక్‌బాబు

విజన్ ఉన్న నాయకుడు జగన్‌మోహన్‌రెడ్డి

- జగనన్న సురక్ష ద్వారా తక్కువ వ్యవధిలో అత్యుత్తమ సేవలు
- దర్శి ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్



మాట్లాడుతున్న ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్

దర్శి: విజన్ ఉన్న నాయకుడు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అని ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్ అన్నారు. జగనన్న సురక్ష ముగింపు సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులందరికీ న్యాయం చేసేందుకు జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారన్నారు. నియోజకవర్గంలో 79 క్యాంపులు నిర్వహించి 35,830 సర్టిఫికెట్‌లు మంజూరు చేశామన్నారు. నియోజకవర్గంలో కూడా 97 శాతం సమస్యలు పరిష్కారం చేసినట్లు తెలిపారు. సేవలందించిన వాలంటీర్లు, సచివాలయం సిబ్బంది, మండల స్థాయి, జిల్లా స్థాయి అధికారులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

లోకేష్ వ్యాఖ్యపై ఆగ్రహం

నియోజకవర్గంలో 256 ఎకరాల ప్రభుత్వ భూముల్లో జగనన్న లేఔట్లు వేశామని, ఎక్కడా సెంటు భూమి కూడా కొనుగోలు చేయకపోయినా లోకేష్ రూ.3 కోట్లు దోచుకున్నారనడం సిగ్గుచేటన్నారు. మండల కన్వీనర్ వెన్నపూస అంజిరెడ్డి, గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ డైరెక్టర్ కుమ్మిత అంజిరెడ్డి మాట్లాడుతూ నెలకు జీతాల రూపంలో రూ.కోట్లు చెల్లించే ఎమ్మెల్యే స్థాయిని మరిచి లోకేష్ మాట్లాడటం లోకేష్ హుందాతనాన్ని దిగజారుస్తుందన్నారు. అసత్యాలు ప్రచారం చేసేందుకే పాదయాత్ర పెట్టారా అని ప్రశ్నించారు. కనీసం వార్డు మెంబర్‌గా కూడా గెలవలేని నువ్వా విమర్శించేంది అంటూ లోకేష్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు వెంకటేశ్వరరెడ్డి, బెల్లం చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం

పట్టణంలోని 30 పడకల ఆసుపత్రిని 50 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేసిన నూతన భవనం, డాక్టర్ వైఎస్సార్ అగ్రి ల్యాబ్‌లను గురువారం ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు అధిక పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

రోడ్డు సమస్యపై పచ్చ కుట్ర



రోడ్డు మరమ్మతులు పనులు పరిశీలిస్తున్న మున్సిపల్‌చైర్మన్, కమిషనర్

కనిగిరి రూరల్: ఎన్నో ఏళ్ల నుంచి అభివృద్ధి చెందని శంఖవరం రోడ్డుపై పచ్చ నేతలు, వారి అనుకూల మీడియా కుట్ర పన్ని కావాలని స్థానికులకు రెచ్చకొడుతూ దుష్ప్రచారం చేస్తున్నారు. వాస్తవానికి శంఖవరంలోని లింకు రోడ్డు గత 20 ఏళ్ల నుంచి అభివృద్ధికి నోచుకోలేదు. రోడ్డు అభివృద్ధి చేసేందుకు ఆర్‌అండ్‌బీ శాఖ కింద తారు రోడ్డుగా లేదా పంచాయతీరాజ్ శాఖ సీసీరోడ్డుగా మార్చేందుకు ఎమ్మెల్యే ప్రతిపాదనలు పంపారు. అంతేగాక మున్సిపల్ పాలకులు పలుమార్లు తాత్కాలిక మరమ్మతులు సైతం చేశారు. అయితే స్థానిక టీడీపీ నేతలు సమస్యను పక్కదారి పట్టించి శంవరం గ్రామస్తులను రెచ్చకొడుతున్నారు. శంఖవరం పంచాయతీగా ఉన్నప్పుడు రెండు సార్లు టీడీపీ నేతలే సర్పంచ్‌లుగా పరిపాలన చేశారు. కానీ ఇప్పుడు కావాలని గ్రామస్తులను రెచ్చగొడుతూ వైఎస్సార్ సీపీపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారు. వాస్తవంగా స్థానికులు అడుగుతున్న సమస్య ఒకటైతే దానికి విరుద్ధంగా ఎమ్మెల్యేపై బురదజల్లేందుకు పచ్చ మీడియాతో విష ప్రచారం చేస్తున్నారు. ఈ పచ్చ పన్నాగాన్ని గమనిస్తున్న ప్రజలు టీడీపీ, వారి అనుకూల మీడియాను ఛీ కొడుతున్నారు.

ఎమ్మెల్యే సహకారంతో రోడ్డుకు మరమ్మతులు

ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ సహకారంతో శంవరంలోని రోడ్డుకు తక్షణ మరమ్మతులు చేశారు. రోడ్డు గుంతలను లెవలింగ్ చేసి, క్వారీ డస్ట్ మట్టి పోయించి, దానిపై కంకర చిప్స్ తోలించారు. ఆ రోడ్డులో పెద్ద వాహనాలు వెళ్లినా ఎటువంటి ఇబ్బంది లేకుండా చేశారు. తొలుత స్థానికులు రోడ్డుపై వాహనాల రాకపోకలను అడ్డగించడంతో ఆర్‌డీఓ తోట అజయ్‌కుమార్, సీఐ శివరామకృష్ణారెడ్డి, కమిషనర్ డీవీఎస్ నారాయణరావు స్థానికులతో మాట్లాడి సర్ది చెప్పారు. సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి శాశ్వత పరిష్కార దిశగా చర్యలు తీసుకుంటామని అధికారులు శంఖవరం ప్రజలకు హామీ ఇచ్చారు.

సమస్యను రాజకీయం చేయడం తగదు:

ఈ సందర్భంగా రోడ్డు సమస్య గత 20 ఏళ్ల నుంచి ఉందని మున్సిపల్ చైర్మన్ గఫార్ అన్నారు. గతంలో ఉన్న పాలకులు గ్రానైట్ కంపెనీల దగ్గర డబ్బులు దండుకుని గ్రానైట్ లారీలను గ్రామంలో నుంచి తిప్పించి రోడ్డును ఛిద్రం చేశారని ధ్వజమెత్తారు. శంఖవరం పంచాయతీగా ఉన్నప్పుడు టీడీపీ నేతలే ఎక్కువగా పరిపాలన చేశారని గుర్తు చేశారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత రోడ్డుకు అనేకమార్లు మరమ్మతులు చేశామన్నారు. శంఖవరం లింకు రోడ్డును సీసీ రోడ్డుగా మార్చేందుకు ఎమ్మెల్యే ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు.

పౌష్టికాహారంతో ఆరోగ్యం పదిలం



పౌష్టికాహార కిట్లను పంపిణీ చేస్తున్న జేసీ, జెడ్పీ చైర్‌పర్సన్ తదితరులు

ఒంగోలు అర్బన్: గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకుంటే ఆరోగ్యంగా పదిలంగా ఉంటుందని జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు అన్నారు. వైఎస్సార్ సంపూర్ణ పోషణలో భాగంగా స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో స్పందన భవనంలో బాలింతలు, గర్భిణులకు 10 రకాల పౌష్టికాహార కిట్లను జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, ఏపీఎస్‌సీపీసీఆర్ సభ్యురాలు బి.పద్మావతితో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ వైఎస్సార్ సంపూర్ణ పోషణ కింద జిల్లాలో 13,302 మంది గర్భిణులు, 11,307 మంది బాలింతలకు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ఒక పూట మధ్యాహ్న భోజనం పెట్టేవారని ఇప్పుడు 10 రకాల ఆహార పదార్థాలను ప్రభుత్వం రూ.1.7కోట్లతో నెలకు సరిపడా ఆహార పదార్థాలను టేక్‌హోమ్ రేషన్ పేరుతో అందిస్తుందని తెలిపారు. గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకొని రక్తహీనత, అనారోగ్యాలకు దూరంగా ఉండాలని సూచించారు. కో ఆర్డినేటర్ కిరణ్‌కుమార్, సీడీపీఓ ఫణిరాజ్‌కుమారి, సూపర్‌వైజర్‌లు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా కొంతమంది గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు.

ఓపెన్ స్కూల్ ప్రవేశాల వాల్‌పోస్టర్ ఆవిష్కరణ



వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న డీఈఓ సుబ్బారావు

ఒంగోలు: ఏపీ ఓపెన్ స్కూల్ ప్రవేశాలకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను జిల్లా విద్యాశాఖ అధికారి విఎస్ సుబ్బారావు బుధవారం ఆవిష్కరించారు. స్థానిక సర్వశిక్ష అభియాన్ సమావేశ మందిరంలో ఒకరోజు ఓరియెంటేషన్ క్లాసుల నిర్వహణ కార్యక్రమంలో వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని ఓపెన్ స్కూల్స్ కో ఆర్డినేటర్లంతా డ్రాపౌట్స్ లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఎవరు ఎలాంటి అధిక ఫీజులు వసూలు చేయరాదన్నారు. ఈ ఏడాది నుంచి పాఠ్యపుస్తకాలు, హాల్‌టిక్కెట్లు, విద్యార్థుల ఉత్తీర్ణత సర్టిఫికెట్లు నేరుగా విద్యార్థుల చిరునామాకే పంపిస్తామన్నారు. విద్యార్థుల ప్రవేశాల నమోదులో పుట్టిన తేదీ, పేరులో స్పెల్లింగ్ మిస్టేక్స్ లేకుండా జాగ్రత్త వహించాలన్నారు. పరీక్షలు క్రమం తప్పకుండా నిర్వహించి అందరూ ఉత్తీర్ణులయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. సచివాలయాలను విస్తృతంగా సందర్శించి అక్కడి విద్యా అధికారులను, వలంటీర్లతో మమేకమై అడ్మిషన్లను పెంచాలన్నారు. కార్యక్రమంలో జిల్లా కో ఆర్డినేటర్ బిజ్జం శ్రీనివాసరెడ్డి, డీసీఈబీ చైర్మన్ డి.వెంకారెడ్డి, ప్రభుత్వ పరీక్షల సహాయ కమిషనర్ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఏఎన్‌యూ డిగ్రీ 5వ సెమిస్టర్ పరీక్ష ఫలితాలు విడుదల

ఒంగోలు: ఏఎన్‌యూ పరిధిలో డిగ్రీ కళాశాలల్లో బీఏ, బీఏఓఎల్, బీకాం విద్యార్థులకు జూలైలో నిర్వహించిన విద్యార్థులకు 5వ సెమిస్టర్ పరీక్ష ఫలితాలను వర్సిటీ క్యాంపస్‌లో వైస్ చాన్స్‌లర్ రాజశేఖర్ పట్టేటి బుధవారం విడుదల చేశారు. మొత్తం 11648 మంది రెగ్యులర్ విద్యార్థులు పరీక్షలు రాయగా 9686 మంది ఉత్తీర్ణులయ్యారని వెల్లడించారు. ఫలితాలు డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.ఏఎన్‌యూ.ఏసీ.ఇన్ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. రీవాల్యుయేషన్, జవాబు పత్రాల వ్యక్తిగత పరిశీలన, జవాబు పత్రాల నకలు పొందేందుకు ఈనెల 16వ తేదీ వరకు గడువుందని చెప్పారు. రీవాల్యుయేషన్ దరఖాస్తులను విద్యార్థుల నుంచి స్వీకరించి ఆన్‌లైన్‌లో వర్సిటీకి సమర్పించాలని ప్రిన్సిపాళ్లకు స్పష్టం చేశారు.

రైల్వేస్టేషన్‌ను పూర్తి స్థాయిలో ఆధునికీకరిస్తాం

- రైల్వే ఏడీఆర్ఎం శ్రీకాంత్



సింగరాయకొండ రైల్వేస్టేషన్‌ను పరిశీలిస్తున్న ఏడీఆర్ఎం శ్రీకాంత్

సింగరాయకొండ: కేంద్ర ప్రభుత్వ అమృత భారత్ స్టేషన్ పథకంలో భాగంగా సింగరాయకొండ రైల్వేస్టేషన్ ను ఆధునికీకరించడంతోపాటు ప్రయాణికులకు అన్ని రకాల వసతులు కల్పిస్తామని రైల్వే ఏడీఆర్ఎం శ్రీకాంత్ పేర్కొన్నారు. స్థానిక రైల్వేస్టేషన్‌ను బుధవారం ఆయన తనిఖీ చేశారు. ఏడీఆర్ఎం మాట్లాడుతూ.. అమృత భారత్ స్టేషన్ పథకం కింద జిల్లాలో ఒంగోలు, సింగరాయకొండ రైల్వేస్టేషన్లు ఎంపికయ్యాయని తెలిపారు. ఈనెల 6వ తేదీన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆన్‌లైన్‌లో పనులను ప్రారంభిస్తారని, స్టేషన్‌లో ప్రారంభోత్సవ ఏర్పాట్లు ఏవిధంగా చేపట్టాలో స్థానిక రైల్వే అధికారులకు పలు సూచనలిచ్చారు. రైల్వేలోని వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

పంట కోత ప్రయోగాలపై శిక్షణ

ఒంగోలు అర్బన్: జిల్లా వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో ప్రకాశంభవనంలో పంట కోత ప్రయోగాలపై బుధవారం జిల్లాస్థాయి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులు మాట్లాడుతూ జిల్లాలో ఖరీఫ్ సీజన్‌లో 366 గ్రామాలు, రబీ సీజన్‌లో 435 గ్రామాల్లో ఆహారేతర పంటలపై పంట కోత ప్రయోగాలు నిర్వహించేందుకు ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ ప్రయోగాల ద్వారా పంట దిగుబడులను అంచనా వేస్తామన్నారు. ఇందులో ఇన్సూరెన్స్ పైరులైన వరి, కంది, మినుము, సజ్జ, జొన్న, శనగ పంట కోత ప్రయోగాలను నేషనల్ క్రాప్ ఇన్సూరెన్స్ పథకానికి చెందిన యాప్ ద్వారా ప్రయోగాలను ప్రాథమిక సహాయక గణాంక అధికారులు, గ్రామ వ్యవసాయ సహాయకులు, గ్రామ ఉద్యానవన శాఖ సహాయకులు నిర్వహిస్తారన్నారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖాధికారి శ్రీనివాసరావు, సీపీఓ వెంకటేశ్వర్లు, ఉద్యానవన శాకాధికారి గోపీచంద్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

బంగారం షాపులో చోరీ

ఒంగోలు సిటీ: ఒంగోలులోని మలబార్ గోల్డ్ అండ్ డైమండ్ షోరూమ్‌లో గుర్తు తెలియని మహిళ బ్రేస్‌లెట్ చోరీ చేసి అక్కడి నుంచి ఉడాయించింది. ఈ సంఘటన 31వ తేదీ చోటుచేసుకోగా తాలూకా పోలీసులు బుధవారం కేసు నమోదు చేశారు. వివరాలు.. సోమవారం ఉదయం సుమారు 11.50 గంటలకు గుర్తు తెలియని మహిళ వచ్చి బ్రాస్‌లెట్ కొనాలని చెప్పడంతో షాపులో పనిచేసే మహేష్‌బాబు తొలుత 7.17 గ్రాముల బరువైన బ్రాస్‌లెట్ చూపాడు. ఆ మహిళ విజ్ఞప్తి మేరకు మరి కొన్ని మోడల్స్ కూడా చూపాడు. అయితే ఆ మహిళ ఏమీ కొనకుండా తన వద్ద ఉన్న పాత బంగారం తూకం వేయించుకుని మధ్యాహ్నం 12.15 గంటలకు షాపు నుంచి బయటకు వెళ్లింది. ఈ విషయాన్ని రాత్రి 8.30 గంటల సమయంలో గుర్తించిన సిబ్బంది సీసీ ఫుటేజీ చూసి నిర్ధారించుకున్నారు. స్పెండర్ గోల్డ్ కలెక్షన్‌లో మేనేజర్‌గా పనిచేస్తున్న అశోక్‌కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తాలూకా పోలీసులు తెలిపారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని రెండు గేదెలు మృతి

పొదిలి రూరల్: గుర్తు తెలియని వాహనం ఢీకొని రెండు గేదెలు మృతి చెందాయి. ఈ సంఘటన పొదిలి మండలంలోని కంభాలపాడు బ్రిడ్జి వద్ద ఒంగోలు–కర్నూలు రోడ్డులో మంగళవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. కొనకనమిట్ల మండలం చినారికట్ల గ్రామానికి చెందిన పాలగిరి పెద్దక్కకు చెందిన ఆరు గేదెలు మేత కోసం గ్రామ పొలి మేర సమీపలోని కంభాలపాడు వచ్చాయి. తిరిగి ఇంటికి వెళ్తున్న సమయంలో గుర్తులియని వాహనం ఢీకొనడంతో రెండు గేదెలు అక్కడికక్కడే మృతి చెందాయి. మిగిలిన నాలుగు గేదెలు పరారై ఇంత వరకు కనిపించలేదని బాధితులు చెప్పారు. చనిపోయిన రెండు గేదెల విలువ రూ.1.50 లక్షలు ఉంటుందని తెలిపారు. మృతి చెందిన గేదెలకు పరిహారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.